క్లుప్తంగా

శాకంబరిగా పట్టాలమ్మవారు



శాకంబరీదేవిగా దర్శనమిస్తున్న పట్టాలమ్మవారు

లక్కవరపుకోట: శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ఎల్.కోట గ్రామదేవత పట్టాలమ్మవారు మంగళవారం శాకంబరీదేవిగా దర్శనమిచ్చారు. పురోహితులు ఏ.శ్రీహరిశర్మ అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అలంకరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ



లైబ్రేరియన్ శ్రీధర్‌కు పుస్తకాలు అందజేస్తున్న దాత జయరాం

శృంగవరపుకోట: స్థానిక శాఖాగ్రంథాలయానికి పట్టణానికి చెందిన మేడిశెట్టి జయరాం, స్థానిక కెనరా బ్యాంక్ మేనేజర్ తిరుపతిరావు సంయుక్తంగా రూ.4000లు విలువచేసే పోటీ పరీక్షల పుస్తకాలను వితరణ చేశారు. పుస్తకాలను లైబ్రేరియన్ డి.శ్రీధర్‌కు మంగళవారం అందజేశారు. దాతలకు లైబ్రేరియన్ కృతజ్ఞతలు తెలిపారు.

చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా ముత్యాలనాయుడు



ముత్యాలనాయుడు

శృంగవరపుకోట: మండల చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా తనను నియమిస్తూ ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి కార్యవర్గం నిర్ణయం తీసుకుందని కిలపర్తి ముత్యాలనాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వి.కృష్ణమూర్తినాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘుచక్రవర్తి ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా అధ్యక్షుడు ఇప్పిలివలస గోపాలరావు సూచనల మేరకు తన నియామకం జరిగిందని పేర్కొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న జడ్జి కనకలక్ష్మి

గజపతినగరం: చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని స్థానిక ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.కనకలక్ష్మి అన్నారు. మరుపల్లి గ్రామంలోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో మంగళవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలున్నాయని చెప్పారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమ శిక్షణతో చదువుకోవాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు న్యాయవాదులు, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

దశపర్ణి కషాయం తయారీపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ప్రకృతివ్యవసాయ సిబ్బంది

లక్కవరపుకోట: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా మార్లాపల్లి గ్రామంలో మహిళా సంఘాలకు దశపర్ణి కషాయం తయారీపై ప్రకృతి వ్యవసా య జిల్లా ప్రతినిధి అనిత మంగళవారం అవగాహన కల్పించారు. పది రకాల ఆకులు, గోమూత్రం, పేడతో కషాయాన్ని తయారు చేశారు. ఈకషాయాన్ని 40రోజుల తర్వాత పంటకు పిచికారీ చేసుకోవాలని సూచించారు. పంటకు సోకిన చీడపీడల నివారణకు ఈ కషాయం బాగా పనిచేస్తుందని చెప్పారు. సేంద్రియ ఎరువుల వినియోగం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని వివరించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి



బొండపల్లి: గొట్లాంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్‌లు



చీపురుపల్లి: చీపురుపల్లి మేజర్ పంచాయతీ ఎస్‌డబ్ల్యూపీసీని పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణమోహన్

గంట్యాడ: గ్రామాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే బాధ్యత సర్పంచ్‌లపై ఉందని జిల్లా పరిషత్ సీఈఓ ఎల్.శ్రీధర్‌రాజా అన్నారు. చెత్త నుంచి సంపద తయారీ(సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) కేంద్రాల నిర్వహణపై మండల కేంద్రంలోని ఎస్‌డబ్ల్యూపీసీ వద్ద సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రలకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామాల్లో క్లాప్ మిత్రలు తడి, పొడిచెత్తను సేకరించి దాన్ని ఎస్‌డబ్ల్యూపీసీలకు తరలించి, అక్కడ కుండీల్లో వేర్వేరుగా వేసేలా సర్పంచ్‌లు చూడాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణా లోపం ఉండకూడదన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్నందున కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, తాగునీటి వనరుల్లో క్లోరినేషన్ చేయించాలని చెప్పారు. ఎంపీడీఓ భవాని తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

చీపురుపల్లి: సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సంయుక్తంగా పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఈ. కృష్ణమోహన్ సూచించారు. ఎస్‌డబ్ల్యూపీసీల నిర్వహణపై మండల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రలకు చీపురుపల్లి మేజర్ పంచాయతీ ఎస్‌డబ్ల్యూపీసీలో మంగళవారం శిక్షణ ఇచ్చారు. మండ లంలో ఎస్‌డబ్ల్యూపీసీల నిర్వహణపై ఆరా తీసి, వాటి ప్రయోజనాలను వివరించారు. ఈఓపీఆర్డీ అన్నపూర్ణాదేవి, చీపురుపల్లి మేజర్ పంచాయతీ అధికారి ర్యూన్సీ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.వేణుగోపాల్ తదితర లు పాల్గొన్నారు.

వర్మీకంపోస్ట్ తయారు చేయండి

గజపతినగరం: గ్రామాల్లోని ఎస్‌డబ్ల్యూపీసీల్లో వర్మీకంపోస్ట్ తయారు చేసి రైతులకు అందించాలని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు ఎస్‌డబ్ల్యూపీసీల నిర్వహణ శిక్షణ జిల్లా కో–ఆర్డినేటర్ నాగరాజు సూచించారు. స్థానిక ఎస్‌డబ్ల్యూపీసీలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. మండలంలోని అన్ని ఎస్‌డబ్ల్యూపీసీలను నడిపించా లని, వర్మీకంపోస్ట్ తయారు చేసి రైతులకు కిలో రూ.10 చొప్పున విక్రయించాలని సూచించారు. ఎంపీడీఓ జయంతి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ పప్పు సుదర్శనం, మాస్టర్ ట్రైనీ జి.జనార్దన్‌రా వు పాల్గొన్నారు.

సంపద సృష్టించాలి

గుర్ల: గ్రామాల్లోని ఎస్‌డబ్ల్యూపీసీల ద్వారా సంపద సృష్టించుకుని, ఆ ఆదాయాన్ని గ్రామాల అభివృద్ధికి వినియోగించుకోవాలని పంచాయతీరాజ్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణమోహన్ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల కేంద్రంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. మండల పరిషత్ కార్యాలయ ఏఓ వరప్రసాద్, ఈఓపీఆర్డీ గాయత్రి పాల్గొన్నారు.

సద్వినియోగించుకోవాలి

బొండపల్లి: గ్రామాల్లోని ఎస్‌డబ్ల్యూపీసీలను పంచాయతీలు సద్వినియోగించుకోవాలని మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ డి.వెంకటరమణ, ఈఓపీఆర్డీ సుగుణాకరరావు సర్పంచ్‌లకు సూచించారు. మండలంలోని గ్రామ సర్పంచ్‌లు గొట్లాం గ్రామంలోని ఎస్‌డబ్ల్యూపీసీని మంగళవారం సందర్శించారు. కేంద్రంలో చెత్త నుంచి సంపదను ఏవిధంగా తయారు చేస్తున్నారో సర్పంచ్‌లు పరిశీలించారు.

ఆదాయ వనరులను వినియోగించుకోవాలి

దత్తిరాజేరు: గ్రామాల అభివృద్ధిపై సర్పంచ్‌లు దృష్టి సారించాలని జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి సూచించారు. ఎస్‌డబ్ల్యూపీసీల నిర్వహణపై మండలంలోని పెదమానాపురం ఎస్‌డబ్ల్యూపీసీ వద్ద సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామాల్లో అందుబాటులో ఉన్న ఆదాయ వనరులను వినియోగించుకోవాలని చెప్పారు. మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి

లక్కవరపుకోట: గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ కె.రూపేష్ సూచించారు. సంతపేట గ్రామ సమీపంలోని ఎస్‌డబ్ల్యూపీసీ వద్ద సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులు, క్లాప్‌మిత్రలకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరణ, ఆ చెత్తతో ఎరువులు తయారు చేసే విధానంపై అవగాహన కల్పించారు.ఈఓపీఆర్డీ జ్ఞానేశ్వరరావు పాల్గొన్నారు.



గంట్యాడ: మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా



లక్కవరపుకోట: క్లాప్‌మిత్రలకు అవగాహన కల్పిస్తున్న ఈఓపీఆర్డీ జ్ఞానేశ్వరరావు



దత్తిరాజేరు: పెదమానాపురం ఎస్‌డబ్ల్యూపీసీని పరిశీలిస్తున్న జెడ్పీటీసీ రాజేశ్వరి, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు



గజపతినగరం: పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు శిక్షణ ఇస్తున్న ఎస్‌డబ్ల్యూపీసీల జిల్లా కో–ఆర్డినేటర్ నాగరాజు

కేజీబీవీ సందర్శన



కేజీబీవీలో విద్యార్థినులతో మాట్లాడుతున్న జడ్జి విజయచంద్ర



వేపాడ: చామలాదేవి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో తెలుగు పదాలు చదివిస్తున్న ఎంఈఓ బాలభాస్కరరావు

లక్కవరపుకోట: స్థానిక కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను కొత్తవలస కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.విజయచంద్ర మంగళవారం సందర్శించారు. మరుగుదొడ్లు, తరగతిగదులు, వంటశాల, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. మధ్యాహ్న భోజన వంటకాలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనం అందించాలని సూచించారు. అనంత రం విద్యార్థినులతో మాట్లాడి వసతులు, సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థినుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు. సెలవు దినాల్లో ఇళ్లకు వెళ్లిన విద్యార్థినులు మళ్లీ పాఠశాలకు ఉపాధ్యాయినులు సూచించిన సమయానికి వచ్చేయాలని చెప్పారు. జడ్జి వెంట ఎస్‌ఐ గోపాలరావు, కేజీబీవీ ఎస్‌ఓ ప్రవీణ ఉన్నారు.

పాఠశాలల్లో తనిఖీలు

వేపాడ: చామలాదేవి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, వావిలపాడు ఉన్నతపాఠశాలలో ఎంఈఓ బాలభాస్కరరావు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల హాజరు రికార్డులు, పాఠశాలల పరిసరాలు, వంట షెడ్లు, తరగతి గదులు, విద్యార్థుల వర్క్‌బుక్స్ పరిశీలించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు.అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

500 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ



జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

గజపతినగరం: స్వాతంత్య్ర వేడుకల నేపథ్యంలో మండల కేంద్రంలో స్థానిక సాయిసిద్ధార్థ కళాశాల విద్యార్థులు 500 అడుగుల జాతీయ జెండాతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, గజప తినగరం నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ సరిది దుర్గారావు ప్రారంభించారు. ర్యాలీ సాయిసిద్ధార్థ కళాశాల నుంచి ఆర్టీసి కాంప్లెక్స్ వరకు సాగింది. విజయనగరం పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ శంబర లక్ష్మీన రసింహం, ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజాన రమణ, జిల్లా కార్యదర్శి మండపాక భారతి, మండల అధ్యక్షుడు ఏడుకొండలు, జిల్లా కార్యదర్శి రాజేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



పోలింగ్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



ఓటు వేసేందుకు క్యూలో ఉన్న విద్యార్థులు

కొత్తవలస: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని కొత్తవలస హైస్కూల్ హెచ్‌ఎం సీహెచ్.ఈశ్వరరావు అన్నారు. పాఠశాలలో ఎస్పీఎల్, సీపీఎల్ ఎన్నికలను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని సన్యాసమ్మ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సాధారణ ఎన్నికల తరహాలో ఎన్నికలు జరిగాయి. ముందుగా ఎన్నికల్లో పోటీచేసే విద్యార్థులు నామినేషన్‌లు వేశారు. అనంతరం తరగతిగదుల్లో ప్రచారం చేశారు. ఉపాధ్యాయులు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసి బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ నిర్వహించారు. అనంతరం కౌంటింగ్ జరిపి, విజేతలను ప్రకటించారు.

బడిలో ఆటల సందడి

వేపాడ: స్వాతంత్య్ర వేడుకల నేపథ్యంలో మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు మంగళవారం ఆటలపోటీలు మంగళవారం నిర్వహించారు. ఖోఖో, కబడ్డీ, మ్యూజికల్ చైర్, రన్నింగ్, లాంగ్‌జంప్ ఆటలతో పాటు వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు ఆగస్టు 15న బహుమతులు అందజేస్తామని ఉపాధ్యా యులు తెలిపారు.



దబ్బిరాజుపేట ప్రాథమిక పాఠశాలలో ఆటలు ఆడుతున్న విద్యార్థులు

ఓపెన్ స్కూల్ విద్యాభ్యాసంతో మేలు

పూసపాటిరేగ: ఓపెన్ స్కూల్ విధానాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీఓ ఎం.రాధిక అన్నారు. స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో ఏపీ ఓపెన్‌స్కూల్ విధానంపై మండలస్థాయి అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వాల్ పోస్టర్లు విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాభ్యాసం అర్ధాంతరంగా ఆగిన వారికి, నిరక్షరాస్యులుగా వుండి మధ్యలో చదువు నేర్చుకొని ఉన్నత విద్యాభ్యాసం చేయదలచిన వారికి ఓపెన్ స్కూల్ విధానం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. మండల వ్యాప్తంగా 14 సంవత్సరాలు పైబడిన వారు 10, ఇంటర్‌లో ఓపెన్ స్కూల్ విధానంలో విద్యాభ్యాసం చేయవచ్చన్నారు. సమావేశంలో ఎంఈఓలు పాపినాయుడు, రాజ్‌కుమార్, ఏపీఓ రత్నమాల, ఏపీఎం పెంటం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓలకు బదిలీలు

మెరకముడిదాం: ఎంపీడీఓ ఎం.పావని శ్రీకాకుళం జిల్లాకు మంగళవారం బదిలీ అయ్యారు. ఈమె సార్వత్రిక ఎన్నికలకు ముందు శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలి మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఎన్నికలు పూర్తయి మూడు నెల లు కావస్తుండడంతో ప్రభుత్వం మళ్లీ ఎవరి జిల్లాలకు వారిని బదిలీ చేసింది. ఇక్కడికి కొత్త ఎంపీడీఓ వచ్చేంత వరకు మండల పరిషత్ కార్యాలయ ఏఓగా పనిచేస్తున్న వడ్డాది రమణమూర్తికి ఉన్నతాధికారులు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు.

గుర్ల: ఎంపీడీఓ బి.వెంకటరమణకు మంగళవారం శ్రీకాకుళం జిల్లాకు బదిలీ అయ్యింది. ఆయన స్థానంలో ఇన్‌చార్జి ఎంపీడీఓగా మండల పరిషత్ కార్యాలయ ఏఓ వరప్రసాద్‌ను జిల్లా అధికారులు నియమించారు. గతంలో ఎన్నికల ముందు ఇక్కడ పనిచేసిన బి. కల్యాణి ఎంపీడీఓగా రానున్నట్లు సమాచారం.

ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని వినతి

గజపతినగరం: మండల కేంద్రం నుంచి మెంటాడ వయా ఆంధ్ర వెళ్లే రోడ్డు మార్గంలో పురిటిపెంట రైల్వే గేటు వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జి.శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు రాకోటి రాములు కలెక్టరేట్‌లో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. రైళ్లు వచ్చే సమయాల్లో గేటు వేసేటప్పుడు రెండు వైపులా ట్రాఫిక్ స్తంభించి పోతోందని, వాహనచోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీకి వివరించారు.

ఆకట్టుకున్న ఆధ్యాత్మిక సంగీత విభావరి

విజయనగరం టౌన్: స్థానిక మూడులాంతర్లు వద్దనున్న పైడితల్లి అమ్మవారి చదురుగుడి ఆవరణలో మంగళవారం రాత్రి విశాఖ జిల్లా సింహాచలానికి చెందిన శ్రీశ్రీ మ్యూజిక్ అకాడమీ నిర్వహకురాలు కొల్లూరు దీప్తి నిర్వహించిన సంగీత విభావరి ఆద్యంతం ఆకట్టుకుంది. అమ్మవారి భక్తి పాటలను ఆలపించి అందరిమన్ననలు పొందారు.

17న ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ వేడుకలు

విజయనగరం అర్బన్: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపీయూడబ్ల్యూజే) ఆవిర్భావ వేడుకలు స్థానిక ఐఎంఏ హాల్‌లో ఈ నెల 17వ తేదీన నిర్వహిస్తామని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు అల్లు సూరిబాబు స్పష్టం చేశారు. సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రైవేట్ హోటల్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఈ మేరకు పేర్కొన్నారు. వేడుకలకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పలువురు ఎమ్మెల్యేలు హాజరవుతారని తెలిపారు. ఉమ్మడి విజయనగరం జిల్లా సంఘ సభ్యులంతా హాజరుకావాలని కోరారు. అనంతరం వేడుక షెడ్యూల్‌ను విడుదల చేశారు.

సేవలతోనే గుర్తింపు



బొండపల్లి: ఎంపీడీఓ హరిహరరావును సత్కరిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, ఉద్యోగులు



దత్తిరాజేరు: ఎంపీడీఓ ఎంపీడీఓ చంద్రకుమారిని సన్మానిస్తున్న మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది



వేపాడ: ఎంపీడీఓ నిశ్చలను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

బొండపల్లి: ప్రజలకు అందించిన సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు తీసుకువస్తాయని ఎంపీపీ చల్లా చలంనాయుడు అన్నారు. బొండపల్లి ఎంపీడీఓగా పనిచేసి శ్రీకాకుళం జిల్లాకు బదిలీ అయిన ఎస్.హరిహరరావును మంగళవారం సన్మా నించారు. ఎంపీపీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు ముందు మండలానికి బదిలీపై వచ్చిన ఎంపీడీఓ హరిహరరావు ఎన్నికలను ప్రశాం తంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా సేవలందించారని గుర్తు చేశారు. జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు కోరాడ కృష్ణ,ఈఓపీఆర్డీ సుగుణాకరరావు, ఏఓ డి.వెంకటరమణ, సీనియర్ అసి స్టెంట్ ఎస్.శ్రీనివాసరావు, కెరటాం సర్పంచ్ నంబూరి రాజేష్(బుజ్జి), ఏపీఓ బి.కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ చంద్రకుమారికి సన్మానం

దత్తిరాజేరు: ఎన్నికలకు ముందు మండలానికి శ్రీకాకుళం జిల్లా నుంచి మండలానికి బదిలీపై వచ్చిన ఎంపీడీఓ చంద్రకుమారిని అధికారులు మళ్లీ ఆ జిల్లాకే బదిలీ చేశారు. ఆమెను పెదమానాపురంలో మండల పరిషత్ కార్యాలయ ఏఓ శివాజీ, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు మంగళవారం సన్మానించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సుబ్రహ్మణ్యం బదిలీపై మండలానికి రానున్నారు.

ఎంపీడీఓ నిశ్చలకు సన్మానం

వేపాడ: ఎంపీడీఓ కె.నిశ్చలను ఉన్నతాధికారులు శ్రీకాకుళం జిల్లాకు బదిలీ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది మంగళవారం సన్మానించి, వీడ్కోలు పలికారు.

రావమ్మా... మహాలక్ష్మీ... రావమ్మా...




భక్తుల పూజలందుకుంటున్న లక్ష్మీదేవి



శ్రావణమాసం రెండో మంగళవారం శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమార్చనలు వేడుకగా జరిగాయి. రావమ్మా.. మహాలక్ష్మీ... రావమ్మా...అంటూ మహిళలు పూజల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఇంటికి ఆహ్వానించారు. సామూహిక కుంకుమార్చనలు దుప్పాడ శ్రీక్షేత్రం వేద పండితుల ఆధ్వర్యంలో జరిగాయి. 108 మంది సువాసినీలు లక్ష్మీ సహస్రనామ స్తోత్రములు పఠించారు. కన్నుల పండువగా పూజలు నిర్వహించారు. – విజయనగరం

అవయవదానం మహాదానం



నజిమా బేగంను సత్కరిస్తున్న జయచంద్రనాయుడు

విజయనగరం ఫోర్ట్: అవయవదానం మహాదానమని ఐఎంఏ (ఇండి యన్ మెడికల్ అసోసియేషన్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ముర్రు జయచంద్రనాయుడు అన్నారు. స్థానిక తిరుమల మెడికవర్ ఆస్పత్రిలో అవయవదానంపై మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు అవయవదానం చేసి 8 మంది ప్రాణాలు కాపాడాలని అన్నారు. అవయవదానం పాఠశాల విద్యార్థుల నుంచి ప్రారంభం కావాలన్నారు. మానవ శరీరంలో కిడ్నీ, లివర్, గుండె, కళ్లు అతిప్రధానమైనవని అన్నారు. మరణానంతరం వాటిని దానం చేసి మరొకరి ప్రాణం కాపాడాలని తెలిపారు. ఈ సందర్భంగా భర్తకి కిడ్నీ దానం చేసిన నజిమా బేగంను సన్మానించారు. కార్యక్రమంలో విశాఖపట్నం మెడికవర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ మోహన్ మహరాజ్, తిరుమల మెడికవర్ ఆస్పత్రి ఎం.డి డాక్టర్ తిరుమల ప్రసాద్, ఆస్పత్రి సెంటర్ హెడ్ పద్మకుమార్ తదితరులు పాల్గొన్నారు.